
# యధాగురు...తధాశిష్య

ఆనన్ద




వీరభద్రరావు మీటింగ్ టైం కన్నా ఓ అరగంట ముందే బయ ల్దేరాడు ఐటిడిఎ కాంప్లెక్స్‌కి. ఈ మధ్యకాలంలో తనకి స్కూల్లో పనులకన్నా ఐటిడిఎ కాంప్లెక్స్‌లో పనులే ఎక్కువవుతున్నాయి. ఏదో మీటింగనో, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ అనో, ఇన్స్‌పెక్షన్ అనో తనని పిలుస్తునే వున్నారు. తను హెడ్‌మాష్టరుగా తన స్కూల్లో తనక్రింద పని చేస్తున్న టీచర్లని సరిచూసుకొందుకు గానీ... తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించడానికి గానీ సమయం దొరకడంలేదు. ఈ మీటింగులూ... కమిటీలు.. ఎందుకూ పనికి రావని తనకు తెల్సు కానీ తనకు తెలియడం వల్ల ఏం వుపయోగం లేదు. ప్రాజెక్ట్ ఆఫీసర్‌కి తెలియాలి. తను చాలాసార్లు చెప్పాడు భయప డకుండా.. కానీ నవ్వుతూ ఏదో కారణం చెప్పేవాడే తప్ప ఆ మీటింగులని కేన్సిల్ చెయ్యలేదు.

“సర్... మీటింగ్‌ల కన్నా.. నేను పిల్లల దగ్గరవుంటే వాళ్లని యింకా బాగా చదివించగలను... మా టీచర్లు... సరిగ్గా పాఠాలు చెప్పేటట్లు చూడగలను.. కమిటీలలో నన్ను వెయ్యకండి సార్...” అన్నాడు ఒకసారి వీరభద్రరావు.

“చూడండి వీరభద్రరావ్...మీరు మీ స్కూల్లో వుంటే మీ స్కూల్లో వుండే ఆరువందల మంది పిల్లలు మాత్రమే బాగుపడతారు.. అదే మీరీ కమిటీ లలో వుండి సలహాలిస్తూవుంటే.. మొత్తం మన గిరి జనులందరూ బాగుపడతారు..”

“సర్ నేను ఈలైఫ్ ఇష్టంలేకే.. టీచరుగా జాయినయ్యాను సార్.. గిరిజనులకి సహాయం చేద్దామని.. నా తాసీల్దార్




పోస్టుకి రిజైన్ చేసి ఆశ్రమ స్కూల్లో టీచర్‌గా జాయినయ్యానండీ..నాకా పిల్లలకి చదువు చెప్పుకొని...వాళ్ళ భవిష్యత్తుని తీర్చిదిద్దడంలో వున్న ఆనందం... కమిటీలలోనూ, మీటింగులలోనూ వుండదండీ...''

''ఓ.. మీరు తాసీల్దార్ పోస్ట్ కూడా చేసేరా... మీకంత సేవాభావం వున్నది కాబట్టే మిమ్మల్ని ప్రతీ కమిటీలోని వెయ్యాల్సొస్తోంది... మీరుంటే ఆ డబ్బుల్లో ప్రతీపైసా ఖచ్చితంగా గిరిజనులకే వుపయోగపడుతుందని నా నమ్మకం...''

''సార్ నేను మీకు చెప్పేటంతవాడిని కాను గానీ.. ఈ గిరిజనాభివృద్ధికి అన్నిటికన్నా ముఖ్యం ఫండ్స్ అనుకొంటున్నారంతా... కానీ కావల్సింది సిన్సియర్ ఎండ్ కేపబుల్ టీచర్స్.. వాళ్లని మనం రిక్రూట్ చేసుకోగలిగితే ... ఒక్క పదేళ్ళలో... గిరిజన ప్రాంతాలు.. మిగిలిన ప్రాంతాలకన్నా చాలా అభివృద్ధి చెందుతాయి... వాళ్ళకి చదువు చాలా అవసరం.. అంతకుమించి మరేం అక్కరలేదు.''

''ఇప్పుడు మనం మంచి చదువే యిస్తున్నాం కదా..''

''నిజమే సార్... మంచి చదువే యిస్తున్నాం... కానీ యింకా క్వాలిఫైడ్ టీచర్లుంటే యింకా బాగుంటుంది. మంచి టీచర్లని యింకా ఎట్రాక్ట్ చెయ్యలేకపోతున్నాం. అస్సలు టీచర్లుగా అయ్యేదెవరండీ.. అయ్యేఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్..వగైరా.. వగైరా.. కాలేని వాళ్ళు ఇంజనీర్లో, డాక్టర్లో అవుతారు. అవి కూడా కాలేని వాళ్లు... టీచింగ్ ప్రొఫెషన్‌కి వస్తారు. అందులో కొద్దో గొప్పో చదువుకొన్న వాళ్ళు ప్రొఫెసర్లయి పోతారు... అది కూడా కాలేమనుకొనేవాళ్ళు టీచర్ ట్రైనింగ్ చేసి టీచర్లయిపోతారు.. ఇది మామూలుగా టీచరు పోస్టుకు వచ్చే వాళ్ళ గురించి.. ఇకపోతే మన ట్రైబల్‌స్కూల్ టీచర్ల సంగతి...మరే స్కూల్లోను రాదని తెల్సిన తర్వాత మరే ఛాన్స్ లేదనుకొన్న తర్వాత వస్తారు టీచర్లుగా....''

''కానీ దానికి మనమేం చేయగలం.. మన స్కూళ్ళు పదోతరగతి వరకే కదా... గ్రాడ్యుయేట్లు ఆ మాత్రం చెప్పలేరంటారా...''

''చెప్పలేకపోవడం వుండదండీ.. ఖచ్చితంగా చెప్పగలరు.. అందులో ఇంట్రస్ట్ వున్నవాళ్ళు..చదువుకొనైనా చెప్తారు. కానీ హయ్యర్ క్వాలిఫికేషన్స్ వున్నవాళ్ళు యింకా బాగా చెప్తారు. వాళ్ళని మనం ఎట్రాక్ట్ చెయ్యాలి.. ఏంటండీ..సెకండరీ గ్రేడ్ టీచర్‌కి అయిదువేల రూపాయల జీతం యిస్తే హయ్యర్ క్వాలిఫికేషన్స్ వున్నవాళ్ళు ఏం వస్తారు చెప్పండి.''

''ఇంతకీ ఏం చెయ్యాలంటారు..''

''ఇక్కడ ట్రైబల్ స్కూళ్ళలో టీచర్లకి కనీసం జూనియర్ లెక్చరర్ స్కేల్ యిస్తామంటే మంచి వాళ్ళు. బాగా చదువుకొన్న వాళ్లు. సామర్థ్యం వున్న వాళ్ళు, రావడాన్కి సిద్ధం అవుతారు. అప్పుడు పదేళ్ళల్లో ఈ అటవీప్రాంతం వెనకబడిన ప్రాంతంగా వుండదు.. ఎందుకంటే వీళ్ళు తెలివి తక్కువవాళ్ళు కాదు.. సరియైన అవకాశం యివ్వగలగాలి గానీ...అందుకొంటారు..''

''బాగుంది.. మీరు చెప్పేది నిజమే.. కానీ అది నా చేతిలో లేదుకదండీ.. నేను రికమెండ్ చేసినా గవర్నమెంట్ ఒప్పుకోదు.. అది పార్షియాలిటీ అవుతుంది.. అంతగా అందరికీ యిమ్మంటే.. అది సాధ్యంకాని పని.. అందువల్ల మనం అసాధ్యమైన పనులను వూహించుకొంటూ పని జరగడం లేదని బాధపడుతూ కూర్చునేకన్నా... ఎంత చిన్న పనైనా గిరిజనులకి వుపయోగపడేది చెయ్యడమే మనం చెయ్యలిగింది..''

''నమస్కారం మాస్టారూ...'' అన్నాడు యూడీసీ పరశురాం.

''నమస్తే...నమస్తే..'' అంటూ తను ఆల్రెడీ ఐటిడిఎ కాంప్లెక్స్‌లోకి వచ్చేసేనన్న విషయం గుర్తించాడు వీరభద్రరావు..

అలవాటు ప్రకారం డిటిడబ్ల్యుఒ రూం చేరుకొన్నాడు. డిటిడబ్లుఒ, వీరభద్రరావు.. యించుమించు ఫ్రెండ్స్ అయిపోయారు. డిటిడబ్ల్యుఒ, విశ్వేశ్వరరావు కూడా గిరిజనుల అభివృద్ధికి ఏదో చేసేద్దామన్న తపన వున్నవాడు.. పదిహేను సంవత్సరాలుగా ఒకరికొకరు తెల్సు.. ఇద్దరివీ యించుమించు ఒకేరకమైన ఆలోచనలు...అన్నిటికన్నా తాసీల్దార్ పోస్ట్‌కి రిజైన్ చేసి టీచరవడం వల్ల.. విశ్వేశ్వరరావుకు వీరభద్రరావు మీద గౌరవం...

''నమస్తే సార్..'' అంటూ రూంలోకి ప్రవేశించాడు వీరభద్రరావు.

''నమస్తే...రండి.. మీకోసమే ఎదురు చూస్తున్నాను.. మనమింక ఈ ట్రైబల్స్‌ని బాగుచెయ్యలేమండీ..''

''అదేంటండీ.. అంతమాట అనేసారు.. మనం వున్నదే అందుకు కదా...''

''గవర్నమెంట్ పాలసీ ప్రకారం నడుచుకోవడం.. మన ప్రథమ కర్తవ్యం కదా..మరి తప్పదు.. అంతే...''

''అదేంటండీ.. గవర్నమెంట్ ఐటిడిఎని మూసేద్దామనుకొందా?''

''అది చేసినా.. ఇంత బాధపడేవాడిని కాను.. గవర్నమెంట్ ఇక్కడ నిరుద్యోగులకి ఉద్యోగాలు చూపించాలి కదా..''

''అది మంచిదే కదండీ.. దానికంత బాధెందుకు..'' మధ్యలో అందుకొన్నాడు వీరభద్రరావు.

''నాబొంద.. పూర్తిగా వినండి. అందుకని.. ఈ ప్రాంతంలో వున్న నిరుద్యోగులకి మన స్కూళ్ళలో టీచరు పోస్టులు యివ్వాలని నిర్ణయించింది..''

''ఇక్కడ నిరుద్యోగులలో బియ్యీడీ చేసినవాళ్ళు చాలా తక్కువమంది వుంటారండీ... మరి మిగిలిన వాళ్ళ వుద్యోగాల సంగతి...''

''మీకింకా ప్రాబ్లం అర్థం అయినట్టు లేదు.. టీచర్లకి బియ్యీడీ వుండాల్సిన అవసరం కూడా లేదని నిర్ణయించింది..''

వీరభద్రరావు కళ్ళలో బాధ తాండవించింది.

''అలాగయితే ఒక ప్రాబ్లం వుంది. మన విద్యార్థులలో బాగా చదువుకొన్నవాళ్ళూ, తెలివైన వాళ్ళూ, జ్ఞానాన్ని సంపాదించిన వాళ్ళూ చాలా మంది మంచి వుద్యోగాలే సంపాదించారు. ఆ మిగిలిన వాళ్ళలో చదువంటే యిష్టంలేక, సరిగ్గా చదవక, జులాయిగా తిరిగిన వాళ్ళే ఎక్కువ.. ఒకరిద్దరు ఏదో ఖర్మకొద్దీ నాలెడ్జ్ వున్నవాళ్ళు వున్నా మిగిలిన సంత అంతా అంతే.. అంతేకాకుండా ప్రస్తుతం మనదేశంలో డిగ్రీ చదివిన పిల్లలకి ఇంటర్మీడియట్ పాఠాలు చెప్పడం కష్టం. అంతే కాకుండా బియ్యీడీ కూడా లేకపోతే ఎలా చెప్పాలో కూడా తెలియదు. వాళ్ళేం చెప్తారు. వీళ్ళేం నేర్చుకుంటారు చెప్పండి.''

''ఇంక మన చేతిలో ఏంలేదు. ప్రస్తుతం మీటింగ్ వాళ్ళని రిక్రూట్ చేసుకొందుకు ఎంట్రెన్స్ టెస్ట్‌కి క్వశ్చన్ పేపర్ తయారు చెయ్యడం గురించి మీరే దానికి నాయకత్వం వహించాలి.''

''దీనికి నన్ను పిలిచారు.. మా పిల్లలకి పాఠాలు చెప్పకోనివ్వరేంటండీ...యింక..''

''చూడండి వీరభద్రరావుగారూ.. యింకేం చెయ్యలేం కానీ.. మీరు క్వశ్చన్ పేపర్ తయారు

చెయ్యండి. మరో చిన్న రిక్వస్ట్.. సాధ్యమైనంత ఈజీగా యివ్వండి.. మీ ఆశయాలకు.. ఆలోచనలకి తగ్గ టీచర్లు యిక్కడ రారు.. మీరు క్వశ్చన్ పేపరు ఈజీగా యివ్వకపోతే.. మనకి కావల్సినంతమంది టీచర్లు దొరకరు..''

''అంటే పేపరు టఫ్‌గా వుంటే ఎవరూ సెలెక్టవరని మీకు తెలుసన్నమాట. మరెందుకండీ వాళ్ళని తీసుకొని.. ఈ పసివాళ్ల జీవితాలతో ఆడుకోవడం''

''చూడండీ.. యిప్పుడు టీచరు పోస్టులు ఫిలప్ అవకపోతే ఏ పదేళ్ళకో గానీ కావు.. అందువల్ల యిప్పుడు వచ్చిన వాళ్ళని తీసుకొని.. వాళ్ళకి మీరు ట్రైనింగ్ యిచ్చుకొనో లేకపోతే వాళ్ళని చిన్న క్లాసులకి చెప్పించి.. పెద్ద క్లాసులకి క్వాలిఫైడ్ టీచర్లని మార్చుకోవడమో చెయ్యొచ్చు...''

''నిజమే లెండి..వాళ్ళకి ట్రైనింగ్ యిచ్చుకొని పెద్ద క్లాసులకి చెప్పించడమే నయంలెండి.. ఎందుకంటే అన్‌ట్రైన్డ్ టీచర్లు చిన్న పిల్లలకి చెప్పడం మరీ కష్టం...''

''సరే..మీ యిష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు గానీ.. ముందు మీటింగ్‌కి పదండి.. లేకపోతే టైంకి రాలేదని పీవోకి కోపం వచ్చేస్తుంది..''

***

ఎగ్జామ్ హాల్ దగ్గర నిల్చున్న వీరభద్రరావు బాధపడుతున్నాడు. తను చాలా శ్రమపడి.. ఎనిమిదో తరగతి స్టేండర్డ్‌లో పేపరు తయారు చేసాడు. సైన్స్, సోషల్, లెక్కలు, ఇంగ్లీషు...కష్టపడి తయారుచేసాడు..పేపరు వ్రాస్తున్న వాళ్ళు డిగ్రీ పాసైనవాళ్ళు.. కానీ ఒక్కడు కూడా సరిగా వ్రాస్తున్నట్లు కనబడలేదు. ఎంతసేపూ పక్కవాడిని అడిగేద్దామనో...తెచ్చుకొన్న స్లిప్పులనుండి ఎక్కించేద్దామనో.. అంతే తప్ప వాళ్ళకెవరికీ..సిన్సియర్‌గా వ్రాసే ఉద్దేశం లేదు. ఎందుకంటే వాళ్ళకి ఎనిమిదో తరగతి స్టేండర్డ్ కూడా వుండివుండదు. ఏమాత్రం నాలెడ్జ్ వున్నవాడికైనా మంచి వుద్యోగాలు వస్తున్నాయి. మిగిలిన వాళ్ళందరూ చదువు ఒంటపట్టనివాళ్ళే..

వీరభద్రరావుకి తన జీవితంలో యింక కష్టకాలం ప్రారంభం అయ్యిందని అర్థం అయిపోయింది. ఎందుకంటే ఈ ఎనిమిదో తరగతి జ్ఞానం కూడా లేని వాళ్ళ చేత పదవ తరగతి పాఠాలు చెప్పించాలి. అది అసంభవం అని తనకు తెల్సు. దానికన్నా తను ఆ టీచర్లకి చెప్పే బదులు ఆ పదో తరగతి పిల్లలకే చెప్పుకొంటే వీళ్ళకన్నా బాగా నేర్చుకోగలరేమో.. ఏమో.. ఏమౌతుందో..

***

మళ్ళీ అత్యవసర సమావేశం... మళ్ళీ వీరభద్రరావు, విశ్వేశ్వరరావు.. ఇంకా యిద్దరు ముగ్గురు హెడ్ మాష్టర్లు.. ఒక మెంబరు లోకల్ బాడీనుండి.. అంతా చేరారు. ప్రస్తుతం.. అంతర్జాతీయ సమస్య.. మొత్తం ఎనభై మంది టీచర్లు కావల్సివుండగా పది మంది మాత్రమే పాసయ్యారు ఆ పరీక్షల్లో..

''డియర్ ఫ్రెండ్స్.. ఇప్పుడు మన ప్రాబ్లం ఏంటంటే మొత్తం మనకి ఎనభై మంది టీచర్లు కావల్సివుండగా పది మంది మాత్రమే మన టెస్ట్‌లో పాసయ్యారు. ఇప్పుడేం చెయ్యాలో మీరే ఒక సలహా యివ్వాలి.''

''పేపరు కొంచెం సులభంగా యిచ్చివుండాల్సింది..'' అన్నాడొక సభ్యుడు.

''పేపరు డిగ్రీ స్టేండర్డ్‌లో కాదండీ.. ఎనిమిదో తరగతి స్టేండర్డ్‌లో యిచ్చాం...'' తన తప్పులేదని తేల్చి చెప్పాడు వీరభద్రరావు.

''సులభంగా దిద్దివుండాల్సింది..''

''ఇందులో సులభంగా దిద్దడం ఏంటండీ.. ఏం వ్రాసినా... పది శాతం అయినా అక్షరం లాగ కన్పిస్తే మార్కులేసారులెండి.. అది కాదు మనం ఆలోచించాల్సింది యిప్పుడెలా సాల్వ్ చెయ్యాలి.. ఈ ప్రాబ్లం...''

''ఇప్పుడేం చెయ్యగలం.. క్వాలిఫైయింగ్ మార్కులు లేవని పెట్టుకొంటే.. సీరియల్‌గా ఉద్యోగాలిచ్చుకుంటూపోవడమే...''

''క్వాలిఫయింగ్ మార్కులు లేవంటే.. పరీక్ష మరీ చులకనై పోతుందండీ.. భవిష్యత్తులో మరా పరీక్షలే వద్దంటారు... బ్రతుకు మరీ అధ్వాన్నం అయిపోతుంది..'' అన్నాడు విశ్వేశ్వరరావు.

''ఒకటే సొల్యూషన్‌లెండి.. మనం పేపరు యిచ్చింది యాభై మార్కులకని అనుకొంటే పోతుంది...'' అన్నాడో రాజకీయవేత్త.

''అదెలాగవుతుందండీ.. వంద మార్కుల పేపరు యాభై మార్కులకు తగ్గిస్తే వచ్చిన మార్కులు కూడా సగం అయిపోతాయి కదండీ..'' అన్నాడు కోపాన్ని అణచుకొంటూ వీరభద్రరావు.

''అదెలాగ అవుతాయి.. వచ్చిన మార్కులు మనం తగ్గించం..''


''అదెలాగ సాధ్యం అందులో వంద బిట్లున్నాయి.. ఒక్కొక్క దానికి ఒక మార్కనుకొని వంద మార్కులకి పేపరు దిద్దాం.. యిప్పుడు వచ్చిన మార్కులని యాభై మార్కులకనడం ఎలాగవుతుంది. యాభై మార్కులకంటే బిట్టుకి అరమార్కు అవుతుంది కదా.. కాబట్టి వచ్చిన మార్కులు సగం అయిపోతాయి.'' ఓపిగ్గా అర్థం చేద్దామని ప్రయత్నిస్తూ..

''సారూ.. అది నాకు తెల్సుగానీ.. పేపరు దిద్దడంలో ప్రశ్నకి ఒక మార్కనుకొంటే పోలే..''

ఏ లాజిక్‌కీ అంతు చిక్కని సలహా.. అయినా తను దేశంలో వున్న మంచి టీచర్లని ఎట్రాక్ట్ చెయ్యాలని చెప్తూవుంటే.. ఇక్కడ బాగా చదువుకొన్న వాళ్ళు మంచి వుద్యోగాలకు వెళ్లిపోగా.. లిటరల్‌గా చదువురాని, చదువులేని వాళ్ళని టీచర్లుగా తీసుకొందుకు.. యిది శ్రీకారం... దీనికి అంతెక్కడో.. టీచర్లని తీసుకోక తప్పనప్పుడు ఈ సలహాని పాటిస్తే మాత్రం ఏం తప్పు... అయినా తను ఒప్పుకోనంత మాత్రాన.. మిగిలిన వాళ్ళు వూరుకొంటారా.. ఆ పెద్దమనిషితో వాదించి తను బీపీ పెంచుకోవడం తప్ప మరేం వుపయోగం లేదన్న విషయం మిగిలిన సభ్యుల మొహాలు చూడగానే అర్థం అయిపోయింది. సభ్యులందరూ ఆ సలహానిచ్చిన వ్యక్తిని ఐన్‌స్టీన్ అవతారంగా భావించి రెప్పవెయ్యకుండా, నోరుముయ్యకుండా అతనివైపే చూస్తుండిపోయారు...

''అయితే యిప్పుడు పాస్ మార్క్ పదిహేడున్నర అన్నమాట. పదిహేడున్నర దాటినవాళ్ళు ఎంతమంది వున్నా చూడు.'' అన్నాడు డిటిడబ్ల్యుఏ.

''ఎనభైమంది వున్నారు సార్'' అన్నాడు సహా



దేవుడు కంప్యూటర్‌లో ఎక్సెల్ షీట్‌లో టోటల్ మార్కుల్ని సార్ట్ చేసి.

"ఫైనల్‌గా పద్దెనిమిది మార్కులు పెట్టండి.. మనకి ఎనభైమంది వచ్చేస్తారు. ఎక్కువమంది వస్తే మొదటి ఎనభై మందినీ తీసుకొంటాం.. తక్కువ వస్తే మిగిలిన పోస్టులు మళ్ళీ సారి తీసుకొందాం. రేపటికల్లా లిస్ట్ నోటీసుబోర్డ్‌లో వుండాలి" అంటూ సాధికారకంగా ఆర్డరు జారీ చేసి నెమ్మదిగా జారుకొన్నాడు సీవో.

వీరభద్రరావుని చూడడాన్కి ధైర్యంచాలక.. ఓదార్చలేక... డి టిడబ్ల్యుఒ "రేపటికల్లా లిస్ట్ బైటకి రావాలి." అంటూ

సంబంధిత వుద్యోగస్తులకు ఆజ్ఞలు జారీచెయ్యడానికి వెళ్ళిపోయాడు.. ఇంకేం చెయ్యలేక.. ఈసురోమంటూ యింటికి బైల్దేరాడు వీరభద్రరావు.

"మనం ఇలాంటివి తప్పు అనేముందు కనీసం వెయ్యి సార్లు ఆలోచించాలి. ఇంకా దానికోసం నీకన్నా అన్ని విషయాల్లో నీ సీనియర్ అయిన వెంకటేశ్వర్లు మీద యుద్ధం ఒకటి... పెద్దవాళ్ళు చెప్పింది వినాలికదా.. వినకుండా నీ మొండివాదం ఎందుకు. ముందు నువ్వు లెక్కలు సరిగా నేర్చుకొని డౌటుంటే మమ్మల్ని ఎవర్నయినా అడిగి తెల్సుకొని.. ఆ తర్వాత పిల్లలకి చెప్పు.. అంతే కానీ పిల్లలకి తప్పు నేర్పి వాళ్ళ బతుకులు పాడుచెయ్యకు.."

***

వీరభద్రరావు స్కూలుకి కూడా ఓ నలుగురు టీచర్లు వచ్చారు.. ఒక్కడు కూడా ఇంగ్లీషులో ఒక వాక్యం కూడా సరిగ్గా వ్రాయలేడు.. కాబట్టి ఇంగ్లీషు క్లాసులు వాళ్ళకి యివ్వడం జరగలేదు... ఆ లెక్కన ఏ సబ్జక్టూ వాళ్ళకి యివ్వకూడదు. కాకపోతే ఖాళీగా కూర్చోబెట్టి జీతం యివ్వలేరు కదా.. అందుకని ఒకడికి తొమ్మిదో తరగతి లెక్కలు, సైన్సూ మిగిలినవాళ్ళకి ఏడు, ఎనిమిది తరగతులని అప్పగించారు. పదో తరగతి విద్యార్థులకు పొరపాటునకూడా వాళ్ళ గాలి సోకకుండా జాగ్రత్త పడుతున్నారు. కానీ, తమకు తెల్సు.. మళ్ళీ యేడాది ఈ పిల్లలకి మొదటినుండీ చెప్పుకోవల్సి వస్తుందని.. ఆలోచనల్లో రాత్రి భోజనాలు సరిగ్గా జరుగుతున్నాయో లేదో చూడ్డానికి హాస్టల్ వైపుకు వెళ్ళాడు వీరభద్రరావు. హాస్టల్ దగ్గరవుతుంటే పెద్దగా రెండు గొంతులు విన్పిస్తున్నాయి. ఒక గొంతు తనకు బాగా పరిచయమైన గొంతే. మేథ్స్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు.. రెండో గొంతు.. ఎవరిదో సరిగ్గా పోల్చుకోలేకపోయాడు.. స్కూలు పిల్లల్తో అంత గట్టిగా వాదించాల్సిన అవసరం లేదు. దగ్గరకెళ్తే అర్థం అయ్యింది. అది కొత్త టీచర్ సన్యాసిదొర గొంతు.. తనని చూడగానే వెంకటేశ్వర్లు తగ్గి...

"చూడండి మాస్టారూ... తొమ్మిదో తరగతి లెక్కలపుస్తకం నిండా తప్పులే వున్నాయంటున్నాడు.. ఈ దొర.. నేను పదేళ్ళగా చెప్తున్నా కదండీ.. నాకైతే ఒక్క తప్పుకూడా కన్పించలేదు."

"సరేనండీ.. అతను దేన్ని తప్పంటున్నాడో తెల్సుకొంటే సరిపోతుంది కదా.. ఇంతకీ దొరా.. ఏ లెక్కల్లో తప్పులున్నాయంటావు.."

"లాగరిథమ్స్‌లో తప్పులున్నాయండీ.. ఒక లెక్కలో $\log_{10}5$ ఎంతో యిచ్చాడు. $\log_{10}25$ కనుక్కోమన్నాడు. అదేమన్నా బుద్ధున్న ప్రశ్నే.. $\log_{10}2$ నుండి $\log_{10}25$ ఎలా కనుక్కోగలమండీ.. $\log_{10}5$ ఇస్తే $\log_{10}25$ $2\log_{10}5$ అవుతుంది కాబట్టి కనుక్కోవచ్చు..."

"చూడు దొరా.. ఆ పుస్తకాలు పెద్ద పెద్దవాళ్ళు వ్రాసారయ్యా.. వాళ్ళని తప్పని అనే ముందు.. ఒకటికి పదిసార్లు ఆలోచించాలయ్యా.. ఏం లాగ్ 2 ఇస్తే లాగ్ 5 కనిపెట్టలేవా.."

"ఏం లాగ్2 ని లాగ్ 10/5 అని వ్రాయకూడదా.. అంటే అది $\log_{10} 10 - \log_{10} 5$ అవుతుంది కదా... $\log_{10} 10$ వేల్యూ 1 అన్న విషయం అందరికీ తెల్సిందే కదా. అలాంటప్పుడు $\log_{10} 5$ వేల్యూ కట్టగలం కదా.. ఇంక దాన్ని తప్పు అనడం దేనికి." అంటూ అందుకొన్నాడు వెంకటేశ్వర్లు.

"మనం ఇలాంటివి తప్పు అనేముందు కనీసం వెయ్యిసార్లు ఆలోచించాలి. ఇంకా దానికోసం నీకన్నా అన్ని విషయాల్లో నీ సీనియర్ అయిన వెంకటేశ్వర్లు మీద యుద్ధం ఒకటి...పెద్దవాళ్ళు చెప్పింది వినాలికదా.. వినకుండా నీ మొండివాదం ఎందుకు. ముందు నువ్వు లెక్కలు సరిగా నేర్చుకొని డౌటుంటే మమ్మల్ని ఎవర్నయినా అడిగి తెల్సుకొని.. ఆ తర్వాత పిల్లలకి చెప్పు.. అంతే కానీ పిల్లలకి తప్పునేర్పి వాళ్ళ బతుకులు పాడు చెయ్యకు.."

"నాకు లెక్కలు రాకపోవడం ఏంలేదు సార్.. అది అలా చెయ్యొచ్చు కానీ.. అది పొరపాటున అలా యిచ్చారు..మనం దానిని తప్పు అనకుండా యిలా చేస్తున్నాం."

అర్థం అయిపోయింది వీరభద్రరావుకి.. తనకి తెలియకపోవడం ఒక తప్పు.. అది యింకొకళ్ళు చెప్పినా వినకపోవడం రెండో తప్పు.. తప్పని తెల్సిన తర్వాత కూడా నిజాన్ని ఒప్పుకోలేని అహంకారం మూడో తప్పు.. ఆ తొమ్మిదో తరగతి కుర్రాళ్ళ బ్రతుకుల్ని దేవుడే కాపాడాలి...

***

తొమ్మిదో తరగతి పిల్లలమీద సన్యాసిదొర ప్రభావం తనూహించినదాని కన్నా ఎక్కువగానే వుంది. సన్యాసిదొర బియ్యెస్సీ అవడంవల్ల కొంత లెక్కలు వచ్చు... కానీ అన్నీ తనకే తెల్సను కొంటాడు.. తప్పులు చెప్తాడు.. ఇప్పుడా పిల్లలు పదో తరగతికి వచ్చారు.. ప్రస్తుతం ఆ పిల్లలకి తప్పులే మిగిలాయి. పిల్లలు సాధారణంగా టీచర్ని అనుకరిద్దామనుకొంటారు. అందువల్ల ఆ పిల్లలకి సన్యాసిదొరలో వున్న అహంకారం, పిడివాదం మాత్రం అంటుకొన్నాయి. లెక్కలు కాన్సెప్ట్స్ అన్నీ తారుమారుగా తెల్సు పిల్లలకి. తను ఆ తప్పులు దిద్దడాన్కి పిల్లలు తననే అంత ఈజీగా నమ్మే స్థితిలో లేరు. సాధారణంగా మనుష్యులు చెడ్డవాటి వైపు ఈజీగా ఆకర్షించబడతారు. యింక మరెవ్వరూ ఆ క్లాసు మేనేజ్ చెయ్యలేరని తనే తీసుకొన్నాడు. పగలు, రాత్రి కష్టపడి లెక్కలు నేర్పడానికి తల ప్రాణం తోక్కొచ్చింది. కొంతమందికి తనే కాదు ఆ బ్రహ్మదేవుడు కూడా నేర్పలేడేమో.. మొండితనం, పిడివాదం, అహంకారం...సన్యాసిదొర ప్రభావం.. వీళ్ళకి నాయకుడు మత్స్యంనాయుడు.. తనకు అనుమానం ఈ మత్స్యంనాయుడు పాసవడని.. ఈ సంవత్సరం తక్కువమందే పాసవుతారు. దానికి తన పొరపాటే కారణం. తొమ్మిదో తరగతి లెక్కలు చెప్పమని సన్యాసిదొరకి అప్పగించడమే.. ఈ సంవత్సరమైనా ముందు మేల్కోవాలి. ఈ టీచర్లని ఆరేడు తరగతులని దాటనివ్వకూడదు. ముందు పిల్లలు నేర్చుకొన్న తప్పుడు కాన్సెప్ట్స్ సరిచేసి సరిగ్గా నేర్పడానికి అక్టోబరు వచ్చేసింది. సగం మంది బాగానే నేర్చుకొంటున్నారు. మిగిలినవాళ్ళు పరీక్షల్లో పోతారు.

***

క్రొత్తటీచర్లతోనీ.. మీటింగులతోనీ అలసిపోయి మూడేళ్ళలో వృద్ధుడైపోయాడు వీరభద్రరావు. మళ్ళీ మీటింగ్...తనకి తెల్సు ఈ మీటింగ్ ఎందుకో.. సన్యాసిదొర చెప్పనే చెప్పాడు. మళ్ళీ టీచర్ల రిక్రూట్‌మెంట్ జరగబోతోందని.. అందులో సన్యాసిదొర కూడా సభ్యుడే. అందుకు క్వశ్చన్ పేపరు తయారుచెయ్యడానికి నలుగురు టీచర్ల సబ్ కమిటీ.. అందులో కూడా తనున్నాడు. కష్టపడి క్వశ్చన్ పేపరు మూడేళ్ళ క్రితం తయారుచేసినదాని కన్నా తేలికగా ఆరవ తరగతి స్టేండర్డ్‌లో తయారు చెయ్యాలని మౌఖిక ఉత్తర్వులు అందాయి. క్రిందటిసారి ఆ వచ్చే టీచర్లని తను ట్రైన్ చెయ్యొచ్చన్న చిన్న ఆశ వుండేది.. ఈసారి అదీలేదు.. సన్యాసిదొరని చూసిన తర్వాత ఆ ఆశ అడియాస అయిపోయింది. అందుకే ఏదో మెకానికల్‌గా తన పని తను చేసుకొని పోతున్నాడు. తన బాధంతా తన స్కూలు నుండీ ఎవరికీ ఈటీచర్ పోష్టు రాదు... రాకూడదు కూడా.. ఎందుకంటే తను కష్టపడి లెక్కలు నేర్పిన పిల్లలు ఇంజనీరింగ్, మెడిసన్ చదువుకొండుకి వెళ్ళిపోయారు. ఇంటర్మీడియట్‌తో చదువులు మరి రాని చదవలేని వాళ్ళెవరికీ ఈ వుద్యోగాలు రాకూడదు.. ఎసెన్షియల్ క్వాలిఫికేషన్.. ఇంటర్మీడియట్‌కి తగ్గించేసారు కాబట్టీ వాళ్ళందరికీ ఎలిజిబిలిటీ వుంది.. కానీ తను మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాడు.. వాళ్ళెవ్వరికీ ఈ వుద్యోగాలు రాకూడదని.. ఎందుకంటే కారణాలు ఏమైనా యిప్పటికే గిరిజనులకి జరిగిన అన్యాయం...మరి తిరిగి బాగుచెయ్యలేనిది... అందులో తన భాగం కూడా వుందనే తను భావిస్తున్నాడు. ప్రతీ మెట్టుమీదా తను వ్యతిరేకించినా...

తన మాట ఎవ్వరూ పట్టించుకోలేదు. బాధతోనే మొత్తం పరీక్షా విధానం పూర్తిచేసాడు...తను ఏ మొహాలనైతే చూడకూడదనుకొన్నాడో ఆ మనుష్యులనందరినీ అక్కడ చూసాడు.. తనేం చెయ్యలేడు.. తన డ్యూటీ నిర్వర్తించడం మినహా.....

***

తను అనుకొన్నంతా జరిగింది. ఆసారి పాస్ మార్క్‌గా పెట్టుకొన్న పద్దెనిమిది మార్కులు కూడా రాలేదు చాలామందికి..

ఎనిమిదిమంది మాత్రమే సెలక్టయ్యారు. మిగిలిన వాళ్ళందరికీ పాస్ మార్క్.. అదే.. క్రిందటిసారి తగ్గించిన పాస్‌మార్క్ కూడా రాలేదు. ఈసారి పరీక్ష వ్రాసిన వాళ్ళందరూ... క్రిందటిసారి పరీక్ష వ్రాసిన వాళ్ళ శిష్యులే కదా.. గురువుని మించిన శిష్యులు.. ఏంచెయ్యాలి.. మళ్ళీ పెద్దగా వాగ్వివాదాలు జరిగాయి. వీరభద్రరావు తన సాయశక్తులా ప్రయత్నించి తనేం చెయ్యలేడన్న విషయం తెలుసుకొని నీరసంగా ఒకమూల కూలబడ్డాడు.

''క్రిందటిసారి పరీక్షలో పాస్ మార్క్‌ని పద్దెనిమిదికి మార్చారు. ఈసారి తొమ్మిదికి మార్చితే సరిపోతుంది..'' అన్నాడు సన్యాసిదొర.

''అదెలాగండీ... పేపరు వందకి కదా యిచ్చాం.''

''అందుకే కదండీ వంద మార్కుల పేపరుకి ముప్ఫయి ఐదు మార్కులు పాసు...అదే ఇరవై ఐదు మార్కులకి ఎనిమిదీ ముప్పాతిక అవుతుంది.

''అదేంటి మాష్టారూ.. అలాగంటారు.. వున్నాయ్ కదా.. వందకి ముప్ఫయి అయిదు అంటే ఇరవై ఐదుకి ఎనిమిదీ ముప్పాతిక.. ఇంకేంటి వుండాలి మాష్టారూ..''

దాన్ని రౌండ్ చేస్తే తొమ్మిది అవుతుంది.''

దీంతో కోపం వచ్చింది వీరభద్రరావుకి.

''సన్యాసిదొరా నువ్వు లెక్కల టీచరువని మర్చిపోతున్నావ్.. ఇవి ఏ అనుపాతంలో వున్నాయో వచ్చిన మార్కులు కూడా అదే అనుపాతంలో వుండాలికదా.''

''అదేంటి మాష్టారూ.. అలాగంటారు.. వున్నాయ్ కదా.. వందకి ముప్ఫయి అయిదు అంటే ఇరవై ఐదుకి ఎనిమిదీ ముప్పాతిక.. ఇంకేంటి వుండాలి మాష్టారూ..''

లెక్కలు మాష్టారి నుండీ వూహించని సమాధానానికి బాధపడ్డాడు వీరభద్రరావు.. అంతకన్నా ఏం చెయ్యలేని అసహాయతతో...

***

మత్స్యంనాయుడికి తొమ్మిది మార్కులు వచ్చాయి.. సెలక్టయ్యాడు.. ఆర్డరు తీసుకొని తను చదువుకొన్న స్కూల్‌కే బయల్దేరాడు.

''మాష్టారూ.. ఈ స్కూల్లోనే టీచర్‌గా జాయినవడానికి వచ్చానండి..''

కళ్ళు తిరిగాయి.. వీరభద్రరావుకి.. తను ఏదైతే వద్దనుకొన్నాడో అదే జరిగింది మత్స్యంనాయుడు తన స్కూలుకే వచ్చాడు...

''ఇంతకీ ఏ సబ్జక్టులు చెప్పగలవు...''

''మీకు తెలీందేంటండీ.. ఏదైనా చెప్పగలను.''

''వెరీ గుడ్.. ఇవ్వాళ నాకు పీవో గార్ని కలవాల్సిన పని వుంది. నువ్వు రేపు జాయినవుదువు గాని లేవయ్యా...''

''అలాగే మాష్టారూ...'' అని వెళ్ళిపోయాడు.

***

వీరభద్రరావు మరెవ్వరికీ ఆప్రాంతాల్లో ఎక్కడా కన్పించలేదు. ఆఖరిగా వీరభద్రరావుని చూసినవాడు పీవో గారి ప్యూన్... అతని చేతికే తన రిజిగ్నేషన్ లెటర్ యిచ్చాడు. అంతే మరి తను స్కూల్లోగానీ... ఆఫీస్‌లో గానీ.. మరెక్కడా కన్పించలేదు.. కొందరు చచ్చిపోయాడంటారు.. కొంతమంది సన్యాసి అయి అడవిలో తపస్సు చేసుకొంటున్నాడంటారు.. అన్నీ

విన్నమాటలే.. కన్నమాట ఒక్కటీలేదు....

★


## మీ పెట్టుడు పళ్ళు నేచురల్‌గా లేవా ? కాంప్రమైజ్ కావద్దు!!

ప్రతి పది మందిలో నలుగురు కృత్రిమ దంతాలపై ఆధారపడి ఉన్నారని ఓ అంచనా ! ఎంతో ఖర్చు చేసి అమర్చిన కృత్రిమ దంతాలు చాలావలకు నిరాశనే మిగిలిస్తున్నాయని 50 శాతం మంది ఫిర్యాదు !



ట్రీట్‌మెంట్‌కు ముందు

**ఇమిడియట్ డెంచర్లు ఎంతో సౌకర్యం**

పళ్ళు వదులైనప్పుడో లేదా అవి తీసిపెట్టాల్సి వచ్చినప్పుడో మునుపైతే కొన్ని వారాల వరకు ఆగాలనేవారు. కాని ఇప్పుడలా కాదు. ఆధునిక దంత వైద్యంలో పళ్ళు పీకిన కొన్ని గంటలలోపే కృత్రిమ దంతాలను అమర్చగలుగుతున్నాము. వీటినే ఇమిడియట్ డెంచర్లంటారు. వీటి వల్ల చికిత్స తరువాత బయట తమ పనులు చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

**ట్రయల్ డెంచర్లు తప్పనిసరి !**



### ఆధునిక దంత వైద్యం

డా॥ కె.ఎం.సుమలత B.D.S., డైరెక్టర్

చాలాసార్లు పళ్ళు బిగించుకున్న తర్వాత అవి పేషెంటుకు నచ్చవు. పొట్టిగా ఉన్నాయనో లేదా పొడవుగా ఉన్నాయనో, రంగు సరిగా లేదనో సైజు సరిపోలేదనో మనం వంకలు పెడుతుంటాం. దంత వైద్యుడ్ని నిందిస్తాం. ఇటువంటి సంకట స్థితి నుండి బయట పడాలంటే ఉన్న ఒకే మార్గం ట్రయల్ డెంచర్లు.

**మనకు తగ్గట్టుగా పళ్ళుండాలి !!**

మనం కొంత మందికి తయారు చెయ్యబడ్డ పళ్ళను చూస్తే 'పెట్టుడు పళ్ళు'గా చెప్పేయచ్చు. ఎందుకంటే అవి వారి వయసుకు తగ్గట్లు ఉండవు. కృత్రిమ దంతాలను ఓ పద్ధతి ప్రకారం తయారు చేయాలి.

పెట్టుడు పళ్ళలో కూడా ఆడ, మగలుంటాయి. ఆడవారికి బిగించే పళ్ళైతే సున్నితంగాను, మెరిసే రంగుతోను, పెదవుల ఆకారానికి తగ్గట్టుండాలి. అదే మగ వారికైతే కొంచెం పెద్ద సైజులో దృఢంగా కన్పిస్తూ పంటి కొసలు రాటుతేలినట్టు, కొంత అరిగినట్లుంచాలి. ఇలా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ముఖానికి నప్పేట్లు చెయ్యగలిగినప్పుడే అమర్చే కృత్రిమ దంతాలు నాచురల్‌గా కన్పిస్తాయి.

**ఇబ్బంది కొన్ని రోజులే !**

మనకు మొదట్నుంచి నోట్లో ఉన్న సహజసిద్ధ దంతాలను తీసేసి ఒక్క రోజులో వేరే పళ్ళు



ట్రీట్‌మెంట్‌కు తరువాత

అమర్చగానే అందరూ కాకపోయినా కొంతమంది అసౌకర్యంగా ఫీలవుతారు. ఇది కేవలం ఒకటి రెండు రోజులే. తరువాత ఎంతో సౌకర్యంగా ఉంటాయి. చాలాసార్లు నాచురల్ పళ్ళకంటే కృత్రిమ దంతాలే ఎంతో అందంగా, ఆకర్షణీయంగా, దృఢంగా కూడా ఉంటాయి !!!

**పార్థ దంత వైద్యశాల & రీసర్చి సెంటర్**

600/44/77, పెద్దకాపు లే ఔట్, శ్రీనివాసం కాటేజస్ ఎదురుగా తిరుపతి. Ph:0877-2250555, 2250105